ఈడీ ఆధీనంలోని స్థలాల ఆక్రమణకు యత్నం

నౌహీరా షేక్ పై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17: ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తులను ఆక్రమించేందుకు యత్నించిన హీరా గ్రూప్ సీఈవో నౌహీరా షేక్ పై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నంబర్ 41, 174, 177, 178, 179, 180, 181,182, 211లో టోలీచౌకి ప్రాంతంలో ఉన్న పలు స్థలాలు, భవనాలను 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు జప్తు చేసి అక్కడ బోర్డులు ఏర్పాటు చేశారు. అప్పటినుంచి సదరు స్థలాలన్నీ ఈడీ ఆధీనంలో ఉన్నాయి. కాగా గత నెల 30న గుర్తుతెలియని వ్యక్తులు ఆ స్థలం వద్ద హీరా డెవలపర్స్ పేరుతో బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన ఈడీ అధికారులు సదరు స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెస్ట్‌జోన్ డీసీపీకి లేఖ రాశారు. కాగా, శుక్రవారం ఈడీ అధికారులు పరిశీలించగా.. అక్కడ మరో సారి బోర్డులు కనిపించాయి. ఈ మేరకు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ గజరాజ్ సింగ్ ఠాకూర్ శనివారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నౌహీరా షేక్‌పై ఐపీసీ 447, 427 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రూ.75కోట్ల ఇంటిని కబ్జా చేసే ప్రయత్నం

- బండ్ల గణేశ్ పై డీజీపీకి ఫిర్యాదు

హీరా గ్రూప్ చైర్‌పర్సన్ నౌహీరా షేక్

బంజారాహిల్స్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న హీరా గ్రూప్ అధినేత నౌహీరా షేక్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17: అద్దెకు తీసుకున్న ఇంటిని కాజేసేందుకు సినీ నిర్మాత, కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేశ్ ప్రయత్నించడంతో పాటు తనపై తప్పుడు కేసు పెట్టాడని హీరా గ్రూప్ అధినేత నౌహీరా షేక్ ఆరోపించారు. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని హీరా గ్రూప్ సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నౌహీరా షేక్ మాట్లాడుతూ.. ఫిలింనగర్ సైట్-2లో ఉన్న సుమారు రూ.75కోట్ల విలువైన ఇంట్లోని మొదటి ఫ్లోర్‌ను బండ్ల గణేశ్‌కు 2021 జూన్ 5న అద్దెకు ఇచ్చామని, 11నెలలు రెంటల్ అగ్రిమెంట్ కూడా చేశామని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత కూడా తన ఇంటిని ఖాళీ చేయకపోగా, ఈడీ అధికారులు ఇంటిని అటాచ్ చేశారని తెలుసుకున్న బండ్ల గణేశ్.. అడ్డదారిలో ఇల్లు మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకుని వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. 11 నెలలు చేసిన రెంటల్ అగ్రిమెంట్‌ను ఫోర్జరీ చేసి 9 ఏండ్లు అద్దెకు తీసుకున్నట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించాడని, తక్కువ ధరకు ఇంటిని అమ్మాలంటూ ఒత్తిడి తీసుకువస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలుసుకుని అక్కడకు వెళ్లిన తనపై రౌడీల సాయంతో దౌర్జన్యానికి దిగడంతో పాటు ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. ఇంటిని ఆక్రమించుకున్న బండ్ల గణేశ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే.. పోలీసులు ఆయనకే వత్తాసు పలకడం బాధాకరమన్నారు. ఫిలింనగర్ పోలీసుల వైఖరిపై తాను డీజీపీకి ఫిర్యాదు చేశానని, సోమవారం నగర పోలీస్‌కమిషనర్‌ను కలువనున్నట్లు తెలిపారు.

ఆర్టీఏలో బదిలీలపై గోప్యత..?

అధికారుల్లో అసహనం..!

రాత్రి నేరుగా అధికారుల వాట్సప్, మెయిల్‌కు సమాచారం

- వ్యక్తిగతంగా ఉత్తర్వులు జారీ చేస్తున్న రవాణాశాఖ

- తాజాగా 9 మంది ఆర్టీవోలు, 37 మంది ఎంవీఐల బదిలీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : ఆర్టీఏలో బదిలీల టెన్షన్ కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం గతానికి విరుద్ధంగా గోప్యత పాటిస్తుండటంపై పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మధ్య రాత్రి అధికారులకు వ్యక్తిగతంగా వాట్సప్, మెయిల్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు. తెల్లారే సరికి మరో కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ అవుతున్నాయి. ఈ ప్రక్రియపై అధికారులు కొంత అసహనానికి గురవుతున్నారు. గతంలో బదిలీ అయ్యే వారి పేర్లన్నీ కలిపి ఒకే ఉత్తర్వు జారీ అయ్యేది. కానీ ఈ సారి ఎంతమంది బదిలీ కావాలో వారందరికి విడివిడిగా వ్యక్తిగతంగా ఆదేశాలు పంపిస్తున్నారు. ఒకే కార్యాలయంలో పనిచేసే వారైనప్పటికీ ఎవ్వరికి రాత్రి బదిలీ ఆదేశాలు వచ్చాయో తెలువడం లేదని అధికారులు చర్చించుకుంటున్నారు. సాధారణంగా బదిలీలు జరిగే ప్రక్రియకు ప్రభుత్వం గోప్యత పాటించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించుకుంటున్నారు. తాజాగా గ్రేటర్ పరిధిలో 9 మంది ఆర్టీవోలు, 37 మంది మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు(ఎంవీఐ) బదిలీ అయ్యారు. కొందరికి ఇతర జిల్లాలో..మరికొందరికి గ్రేటర్‌లోనే బదిలీలు జరిగాయి. గ్రేటర్‌లో మొత్తం పది ఆర్టీఓ కార్యాలయాలుండగా, రెండు (కూకట్‌పల్లి, కొండాపూర్) యూనిట్ ఆఫీసులు ఉన్నాయి. కాగా, గ్రేటర్‌లో ఇద్దరు ఆర్టీవోలు రాంచందర్, సురేశ్ రెడ్డి మినహా మిగిలిన అందరికి గ్రేటర్‌లోనే పోస్టింగ్‌లు దక్కాయి.

గ్రేటర్‌లో బదిలీలు ఇలా..

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
1. ప్రవీణ్ రావు	మేడ్చల్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్	డీటీసీ, కమిషనర్ కార్యాలయం
2. చంద్రశేఖర్	ఆర్టీవో, కరీంనగర్	డీటీసీ, రంగారెడ్డి
2. రవీందర్ గౌడ్	ఆర్టీవో, ఉప్పల్	ఆర్టీవో, నాగోల్
3. వాణి	ఆర్టీవో, కామారెడ్డి	ఆర్టీవో, ఉప్పల్
4. సుభాష్ చంద్రారెడ్డి	ఆర్టీవో, మలక్‌పేట్	ఆర్టీవో, మన్నెగూడ (ఇబ్రహీంపట్నం)
5. రఘునందన్‌గౌడ్	ఆర్టీవో, మన్నెగూడ	డీటీవో, మేడ్చల్
6.సీపీ. వెంకటేశ్వర్‌రావు	ఆర్టీవో, టోలిచౌకి	ఆర్టీవో, ఖైరతాబాద్
7. కిష్టయ్య	ఆర్టీవో, మంచిర్యాల	ఆర్టీవో, మలక్‌పేట్
8. పురుషోత్తమ్ రెడ్డి	ఆర్టీవో, గద్వాల్	ఆర్టీవో, ఖైరతాబాద్
9. ఎం.ఆర్.శిల్పా	ఎంవీఐ, బండ్లగూడ	ఎంవీఐ, మేడ్చల్
10. ఎల్. శ్రీనుబాబు	ఎంవీఐ, ఖైరతాబాద్	ఎంవీఐ, కూకట్‌పల్లి
11. వి ఉమ	ఎంవీఐ, మలక్‌పేట్	ఎంవీఐ, ఉప్పల్
12. విష్ణు దీపక్‌రెడ్డి	ఎంవీఐ, సికింద్రాబాద్	ఎంవీఐ, నాగోల్
13. సుశీల్ కుమార్	ఎంవీఐ, కూకట్‌పల్లి	ఎంవీఐ, మన్నెగూడ

రంగారెడ్డి జిల్లా నూతన డీటీసీగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీరామ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

భూగర్భ జల పరిశోధన

★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

INVESTMENT

★ప్రముఖ బిల్డర్స్ & INFRA కంపెనీలో అధిక రాబడితో పెట్టుబడి ప్రణాళిక Monthly రిటర్న్స్ & ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. ఫోన్: 8464919899. NT-319733

మద్యం (అల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957-All

TV REPAIR

★Laxmi Electronics, LG, Sony, Samsung, All Company LED, LCD TV Repairs at your home. 30 Yrs. Exp. Laxmi Electronics. 7995837063. NT-319954

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ 10 రో॥; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ని॥; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్, ఓం పార్వతీ యాత్ర 10 రో॥; ★20/07 - బద్రి, కేదార్. భాస్కరరావు, 9848486847. NT-311575

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

దర్శనం టూర్స్ & ట్రావెల్స్

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05- చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ప్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★JB Serene City* (Phase-3) 267 Sq.yds. & Phase-4 Beside Club House 215 Sq.yds. Commercial & Sulthanpur (RCI Road), Balapur 120 Sq.yd. Plots Sale Call: 9700021777. NT-319839

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★Kundanpally Inside ORR Exit 8, Near Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

★అతి తక్కువ ధరలో ప్లాట్లు... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 121 చ.గజాల ప్లాట్ రూ. 1 లక్ష మాత్రమే పండ్ల మొక్కలతో... ఫ్రీ మెయింటెనెన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. Cont: 8500664291. NT-319963

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★Plot for Sale in Nagole Prime Location, 130 Sq.yds., North Facing, Full LRS paid, 1L per Sq.yd. (Negotiable). Ph: 8106971306 / 9959097993. NT-311535

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★కద్దూల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

PLOT FOR SALE

★గజం కేవలం 2,500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-313887

★Jadcherla Mahbubnagar NH Facing Jolly Hills DTCP Approved Layout - Total 10 Plots available 388 Sq.yds. each. Contact: 9494779519. NT-319826

★514 గ॥ల సెమీ కమర్షియల్ కార్నర్ ప్లాట్ 66 & 40 ఫీట్ల రోడ్లు కలిగినది @ బొంగలూరు 'X' రోడ్స్, విశ్వేశ్వరయ్య కాలేజ్ ప్రక్కన. Ph: 9848465657 / 8639880852. NT-319708

★Gandipet: 900 Sq.yds. Commercial Plot for Sale. West Facing, 30 Ft. Rd., 130 Ft. Road Facing, Clear Property. 9885271600 / 9182559677. NT-311554

★LB Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds. Plot, 80 Ft. Road, Clear Property. 9885271600 / 9182559677. NT-311553

★చెంగిచర్ల గ్రామ పంచాయతీ ఎదురు గల్లీ, విద్యాజ్యోతి హైస్కూల్ ప్రక్కన 164 చ॥గ॥ ప్లాట్ నెంబర్ 13 అమ్మబడును. సంప్ర: 9494463221. NT-319351

★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-311536

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886-All

LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

★GOLDEN CHANCE: 1 Acer 25 Lakhs 10 Acers Land. Village-0.5 Km. RRR-10 Km. ORR-60 Km. Money Urgent, Call: Tejashwini-9032403803, 9703534294. NT-311564

★యాచారం మం॥, R.R. జిల్లా, తార్ రోడ్ బిట్ 10 ఎ॥ వ్యవసాయ భూమి అమ్మబడును & డెవలప్‌మెంట్ ఇవ్వబడును. కాల్ / వాట్సాప్ మెసేజ్: 6301345737. NT-311071

FLAT FOR SALE

★Luxury Flats for Sale 2BHK, 1080 Sft., Ready to Occupy, No GST, 100% Loan. Saraswati Nagar, Saidabad. 9440498972, 9550533856. NT-09010

★నాచారం మాణిక్ చంద్ రోడ్‌లో 2BHK, 3BHK Flats అమ్మకమునకు కలవు. Ready to Occupy. Per Sq.Feet: 5,100/-. (Mobi): 8142750036, 9440792796. NT-311574

FLAT FOR SALE / RENT

★2 Newly Constructed 2BHK East Facing Flats for Sale and/Rent with Water, Lift & Generator in Prime Location, Sai Vinayak Nagar, Nagaram, Rampally, Secunderabad. 9848052015. NT-313994

HOUSE FOR SALE

★దిల్‌సుఖ్‌నగర్ గడ్డిఅన్నారం, 250 Sq.yds., తూర్పు ఫేస్‌గల ఇల్లు క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 8121539307 / 9032312690. NT-319962

★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1, 2BHK + 2BHK W/F. 150 Sq.yds., 2400 Sft. 1.20 Cr., N/S 175 Sq.yds., 2800 Sft. 1.40 Cr. 100%V. Ready to Occupy. Ph: 9394837211, 9676621311. NT-459

★Indp. House for Sale: 65 Sq.yds., RCC Rajendranagar, Opp. Registration Office. Price: 28 Lacs Nego. Call: 8919384621. NT-311551

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★Uppal Depot, Shankar Nagar, N/W corner, 240 Sq.yds., 2BHK Indp. House @ 1.6 Cr., Near Isha Hospital. Contact: 9966657101, 9985560386. NT-311567

★GR Reddy Nagar, ECIL, G+2+Pent House, Main Road, 2nd Bit upto 50K Rents. Price: 2.80 Cr. Contact: 9502636849. NT-09206

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

TO-LET COMMERCIAL

★రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల మున్సిపాలిటీ, కొంగర కలాన్ గ్రామంలో కమర్షియల్ హౌస్ 2300 Sft., 1st Floor రెంట్‌కి ఇవ్వబడును. సంప్ర॥ Ph: 9703084403. NT-319841

LEASE / RENT

★Commercial Space for Lease / Rent for Hostel / College, any other. 2000 Sft., 2 Floors, Main Road, Sagar Road, Champapet. 8790160760, 7702879032. NT-09009

WANTED

★ఆశ్రయ్ ఆకృతి సంస్థ వసతి గృహంలో పని చేయుటకు ధోబి (చాకలి), వంటమనిషి అనుభవంగల మగవారు కావలెను. 8106841115 / 8328526544. NT-319740

★కాకతీయ ఓల్డ్ ఏజ్ హోమ్, శంషాబాద్‌లో పని చేయుటకు హౌస్‌కీపింగ్ (భార్య, భర్త) స్టాఫ్ కావలెను. వసతి, భోజన సదుపాయాలు కల్పించబడును. Ph: 9963652433, 9059489962. NT-506

WANTED

★Wanted Mechanical/Civil Engineers upto 5 years Experience any where india@14-18K PM. mail: ztvpltd@gmail.com. Contact: 040-27904033/34, 9849001291. Zen Tanks and Vessels Pvt. Ltd. NT-313980

★LIC Agents నియామకాలు జరుగుచున్నవి. Full time / Part time, అర్హత: 10th Pass, వయస్సు: 18 సం॥లు... ఆపైన, అదనపు ఆదాయం కొరకు సంప్రదించండి: 7095700573. NT-319378

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319440-All

FACULTY TEACHERS

★SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally Requires Experienced HM's, Administrators, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Pre-primary, Art, Computer, PET, Librarian, Skating. Attractive Salary, Walk-in-Interview on 17-02-2024 to 18-02-2024 from 9.00 PM to 3.00 PM. Ph: 9010802229 / 9908783168. NT-319964

SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Next to Chaitanyapuri P.O., Dilsukhnagar, Ph: 8978705857, 9581455855. NT-319675

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్హులుగా "టైలర్స్" మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

CHANGE OF NAME

★I, NOONE NAGESH KUMAR, S/o. Noone Madhava Rao, R/o. 24-7-3/A, Sri Balaji Towers, Vishnupuri Colony, Malkajgiri, Medchal Dist., has Changed My Name as NOONIE NAGESH KUMAR, S/o. Noonie Madhava Rao. NT-319966

★I, SMITA SATHYADEVAN, D/o. D Sathyadevan, R/o. 508, Block A, Kundanbagh Apartment, Begumpet. Changed My Name from SMITA SOORAJ SADANAND to SMITA SATHYADEVAN for all Records purposes. NT-319842

★I, PANDALA SUDHAKAR, S/o. Pandala Veeraiah, H.No. 1-60, Manchirevula (V), Narsingi, Gandipet (M), R.R. Dist.-500 075, T.S. In School Records (Bonafied) & Birth Certificate, My Son Name mentioned as PANDALA JASWANTH and in his Aadhar Card No. 5513 5132 9006, mentioned as PRAMANJANAILU. Both above mentioned Names belongs to one person only. NT-311568

★I, VANTEDDU YADAMMA, W/o. V.Govardhan Reddy, R/o. Plot No. 238, Shiva Ganga Hills, Karmanghat, Saroornagar, R.R. Dist.-500 035, T.S. In My Aadhar No. 9654 1556 4600 and in My SBI Account No. 30147832199, My Name mentioned as VANTEDDU YADAMMA and in My Husband's Service Discharge Book, My Name mentioned as V.YADAMMA. Both the above Names belongs to me and one only. NT-319741

★I, JUTTU URMILA (New Name), W/o. Juttu Srisailam, previously Called JUTTU RADHIKA (Old Name), R/o. H.No. 3-169/3/A/1, Nandi Hills, Meerpet, Hyderabad Dist.-500 079. T.S., India and solemnly declare. NT-319741

LOST

★I, NIDHI TIRKEY, D/o. Nilmani Tirkey, R/o. Flat No. 402C, Plot No. 12/13, Vasavi Arcade, Shilpa Park, Kondapur, R.R. Dist., TG-500 084. I Lost My Original Passport bearing No. R7750827, while travelling from Kondapur to Jubilee Hills on 12th February, 2024. If anybody found, pls. Cont: 8922066644. NT-311569

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST Extra) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

చర్లపల్లి, పెద్దాపూర్ : 9182777202 | బోడుప్పల్, పీర్జాదిగూడ : 9182777126 | బడంగ్‌పేట్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, హస్తినాపురం : 9182777204
L.B.నగర్, కొత్తపేట : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

చెరువు ఆక్రమణలను పరిశీలిస్తున్న కమిషన్ సభ్యులు, అధికారులు

చెరువు ఆక్రమణలపై పరిశీలన

దుండిగల్, ఫిబ్రవరి17 : గండిమైసమ్మ-దుండిగల్ మండలం, దుండిగల్ విలేజ్ పరిధిలోని చిన్నదామర చెరువు ఆక్రమణలను శనివారం అధికారులు పరిశీలించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అడ్వకేట్ కమిషన్ సభ్యులు స్థానిక మున్సిపాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు సమీపంలోని ఓ ఇంజినీరింగ్ విద్యాసంస్థ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని సర్వే నంబర్ 483,484,486,488,489,492 లోని 8ఎకరాల 20 గుంటల స్థలంలో నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. చెరువును పరిశీలించిన వారిలో డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ శ్రీకాంత్‌రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాశ్, గండిమైసమ్మ -దుండిగల్ తాసీల్దార్ సయ్యద్ మతిన్, నీటిపారుదల శాఖ డీఈఈ శ్రీనివాస్, ఏఈఈ సారా, ఏడీ బుచ్చిరెడ్డి, డీఐ.గంగాధర్, దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా రిమాండ్

నిందితుల నుంచి 10 లక్షల విలువైన ఫోన్లు స్వాధీనం

వివరాలు వెల్లడించిన రైల్వే ఎస్పీ షేక్ సలీమా

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 17: రైళ్లు, రైల్వే స్టేషన్‌లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మహారాష్ట్ర, కర్